17వ
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం,17 మే 2024

ఈవీఎంలకు పటిష్ట భద్రత

- ఆర్వో జే.వెంకటరావు

కాకినాడ,మేజర్న్యూస్ : పోలింగ్ అనంతరం ఈవీఎం, వివి ప్యాట్‌లకు పటిష్ట భద్రత కల్పించినట్లు కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే.వెంకటరావు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎం, వివి ప్యాట్ ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌లను గురువారం సందర్శించారు. ప్రతిరోజు రెండుసార్లు స్ట్రాంగ్ రూమ్‌లను సందర్శించాలన్న ఆదేశాల్లో భాగంగా అక్కడకు వెళ్లిన ఆయన విధుల్లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్వో తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లకు తాళాలు వేసి సీల్ చేసామన్నారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద మూడంచెల భద్రత కొనసాగుతుందని స్పష్టం చేశారు. సెంట్రల్ పారా మిలటరీ బలగాలతోపాటు, రాష్ట్ర పోలీసులు కూడా నిరంతరం స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతను పర్యవేక్షిస్తారన్నారు. అలాగే నిరంతర పర్యవేక్షణకు ఇద్దరు గెజిటెడ్ అధికారులను కూడా నియమించినట్లు ఆర్వో తెలిపారు. ఈవీఎంల భద్రతపై ఎటువంటి అపోహలు అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.

'లక్ష్య'లో ఘనంగా సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు

కాకినాడ,మేజర్న్యూస్ : లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల ప్రాంగణంలో కిండర్ వండర్‌సమ్మర్‌క్యాంప్ ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ జె.నివాస్ విచ్చేశారు. ముందుగా ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్. శేషారెడ్డి, లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ డా. ఎన్ సుగుణా రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ వందనా బోహ్రా సమక్షంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని దేవుని శ్లోకంతో ప్రారంభించారు. ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్.శేషారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయడానికి,వారికి మానసిక ఉత్సాహాన్ని కలిగించడానికి ఇటువంటి కార్యక్రమాలుఎంతగానో దోహదపడతాయని ఆయన తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకినాడ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ జె.నివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడానికి మరియువారిలో నాయకత్వ లక్షణాలను మెరుగు పరుచుకోవడానికి ఇటువంటి కాంప్స్ ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ డా. ఎన్ సుగుణా రెడ్డి మాట్లాడుతూ సమ్మర్ క్యాంప్ లో నేర్చుకున్న వివిధ అంశాలను ప్రతీ ఒక్కరూ జీవితంలో సద్వినియోగ

పరుచుకోవాలని, తార్కికశక్తిని,దేహధారుడ్యాన్ని, ఆధ్యాత్మిక శక్తిని, సృజనాత్మకత,గాన నైపుణ్యం మొదలైన విభాగాలలో వారి అభిరుచులను పెంపొందించుకోవడానికి ఈ "సమ్మర్ క్యాంప్" ఎంతగానో ఉపయోగ పడుతుందని మరియు విద్యార్థులకు సంగీతం, కుకింగ్, పిరమిడ్స్, శ్లోకాలు, స్విమ్మింగ్, రైఫిల్ షూటింగ్, నృత్యం, కోడింగ్, స్టోరీ టెల్లింగ్, గుర్రపు స్వారీ మొదలైన విభాగాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల సమక్షంలో సరియైన శిక్షణ ఇవ్వబడిందని ఆమె తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ వందనా బోహ్రా మాట్లాడుతూ సమ్మర్ క్యాంప్ ప్రారంభం నుండీ ఎంతో ఉత్సాహంగా జరిగిందని, విద్యార్థినీ విద్యార్థులు అన్ని విభాగాలను ఎంతో క్రమశిక్షణతో నేర్చుకున్నారని మరియు విద్యార్థినీ విద్యార్థులకు సకాలంలో అవసరమైన పౌష్టిక ఆహారం,రుచికరమైన స్నాక్స్ అందించబడ్డాయని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థినీ విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి, తమ భవిష్యత్తుకు చక్కటి దిశానిర్దేశం ఏర్పాటు చేసుకోవడానికిఇటువంటి సమ్మర్ క్యాంప్స్ చాలా ఉపయోగపడతాయని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు పలు గీతాలను, శ్లోకాలు ఆలపించి, వివిధ రకాల నృత్య ప్రదర్శనలు చేసి, మరియు విభిన్న రీతులలో పలురకాల పిరమిడ్స్ నిర్మించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ క్యాంప్‌లో భాగంగా విద్యార్థులు తయారు చేసిన కళాఖండాలు, రూపొందించిన చిత్రాలు చూపరులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి మరియు విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను చూసి ప్రతీ ఒక్కరూ ఎంతగానోఆనందంవ్యక్తంచేశారు.ఈకార్యక్రమములోవిద్యార్థినీ విద్యార్థుల మాతృమూర్తుల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

18వ తేదీ నుండి అన్నవరం

శ్రీ సత్యనారాయణస్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవాలు

అన్నవరం,మేజర్న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణస్వామివారి వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవాలు ఈనెల 18వ తేదీ శనివారం నుంచి 24వ తేదీ శుక్రవారం వరకు జరుగనున్నాయి. 18న స్వామి, అమ్మవార్లను పెండ్లికుమారుడు పెండ్లికుమార్తెలను చేయుట, ఎదుర్కోలు ఉత్సవం, 19న శ్రీ స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవం, గ్రామోత్సవం, 20న రావణబ్రహ్మ వాహన సేవ, 21న పండిత సదస్యం, 22న స్వామి వారి రథోత్సవం, 23న శ్రీ స్వామివారి చక్రస్నానం, 24న శ్రీ పుష్పయాగం జరుగుతాయి. స్వామివారి కళ్యాణ మహోత్సవాలకు దాదాపు లక్ష మంది భక్తులు విచ్చేస్తారని ఆలయ అధికారులు ఈవో కె.రామచంద్ర మోహన్, డిప్యూటీ ఈవో డిఎల్వి రమేష్ బాబు అంచనా వేసి ఆమేరకు ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు దర్శనం, ప్రసాదం, అన్న ప్రసాద వితరణ ఏర్పాట్లు చేస్తున్నారు.

చంద్రబాబు నాయుడుకు భద్రత పెంచిన కేంద్రం

కాకినాడ, మేజర్ న్యూస్ : తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడుకు కేంద్రం భద్రత పెంచినది. గత రెండు రోజులుగా కేంద్రం నుంచి వచ్చిన ముఖ్య భద్రతాధికారులు తెలుగుదేశం కార్యాలయం, కరకట్ట వద్ద చంద్రబాబు నాయుడి నివాసము, గన్నవరం ఎయిర్ పోర్ట్ నుండి కరకట్ట మార్గము తదితరాలను పరిశీలించారు. ఆమేరకు అదనముగా 12×12 రెండు బ్యాచ్‌లుగా 24 మంది ఎస్పీజీ బ్లాక్ కాట్ కమెండోలను కేటాయించారు. ఒకపక్క యూపీ సి.ఎం. యోగీ ఆదిత్యనాథ్, కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ లకు రక్షణ తగ్గించగా, చంద్రబాబుకు రక్షణ పెంచటము ఢిల్లీ పొలిటికల్ సర్కిల్‌లలో చర్చనీయాంశమయినది.

పశు సంవర్ధక సహాయకుల పని వేళల్లో మార్పు - ఎంపిడిఓ

అల్లవరం,మేజర్న్యూస్ : గ్రామ సచివాలయం పరిధిలో రైతు భరోసా కేంద్రాల్లో విధులు నిర్వహించే అనిమల్ హస్బెండ్రి అసిస్టెంట్స్ పని వేళలు మార్పు చేస్తూ వారి శాఖాధిపతి ఉత్తర్వులు జారీ చేశారు. అనిమల్ హస్బండ్రి అసిస్టెంట్లు ఒక్క ఆదివారం తప్ప మిగతా రోజులలో ఉదయం 8 గం నుండి మధ్యాహ్నం 12 గం.వరకు తిరిగి మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉండాలి. అదేవిధంగా వారువారి విధులు సక్రమంగా ఆ నెలలో నిర్వహించినట్లు పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు లిపని తీరు సంప్రప్తి దృవీకరణపత్రం ఇచ్చిన తర్వాతే సచివాలయం సెక్రెటరీ వీరి జీతభత్యాల బిల్లు ఆమోదించింది చెల్లించాలి,ఈ అంశాలు మండలంలోని డిడిఓ కార్యదర్శులు అందరు, అనిమల్ హస్బెండ్రి అసిస్టెంట్లు విధిగా పాటించాలని ఆదేశించడం జరిగింది. ఈ సమీక్షలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, ఏఓబి లక్ష్మణరావు, సీనియర్ అసిస్టెంట్ రమణమ్మ, టైపిస్ట్ ప్రశాంత్ పాల్గొన్నారు.

డెంగ్యూ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ

రంపచోడవరం, మేజర్ న్యూస్ : జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా గురువారం 'సమాజ భాగస్వామ్యంలో డెంగ్యూ వ్యాధిని నివారిద్దాం' అనే నినాదంతో రంపచోడవరం ఏరియా హాస్పిటల్ నుండి బొర్నగూడెం వరకు పెద్ద ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపరింటెండెంట్ కె.లక్ష్మి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ఎలా వస్తుంది, దాని నివారణ చర్యలు, వ్యాధి వస్తే హాస్పిటల్‌లో ఎటువంటి ట్రీట్మెంట్ జరుగుతుందో వివరించారు. ముఖ్యంగా జ్వరం ఎన్నిరోజులు వస్తుంది చూసి నాలుగు రోజులు మించిన జ్వరం వస్తే హాస్పిటల్ సందర్శించాలని సూచించారు. ఎక్కువగా హాస్పటల్లో ప్రజలకు అందుతున్న ట్రీట్మెంట్స్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డెంగ్యూ వ్యాది నివారణ చర్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎన్.వాసు, ల్యాబ్ టెక్నీషియన్ ఐ.నాగభూషణం, వీర కుమార్, స్టాఫ్ నర్స్ అంగన్వాడీలు, డాక్టర్స్ డిసౌజ, హారిక, డాక్టర్ ఇందిరపాల్గొన్నారు.

ముక్కామల శాఖ

గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

పెరవలి,మేజర్ న్యూస్ : పెరవలి మండలం ముక్కామల గ్రామంలో శ్రీ యినప కోళ్ళ రాఘవరావు మెమోరియల్ శాఖాగ్రంథాలయంలో వేసవిజ్ఞానశిక్షణకార్యక్రమం మే 16వ తేదీ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటల నుండి 11-30వరకువిద్యార్థులతోకథల చదివించడం డ్రాయింగ్ నిర్వహించడం జనరల్ నాలెడ్జ్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మద్దిపాటి సత్యం కే వెంకటేశ్వర్లు రిసోర్స్ పర్సన్స్ కే భవాని మధులీల విద్యార్థులు పాల్గొనడం జరిగింది అని గ్రంథాలయ అధికారి ఎం వెంకటేశ్వర్లు తెలియజేశారు.

స్ట్రాంగ్ రూముల భద్రతను పరిశీలించేందుకు సీసీటీవీ కెమెరాల డిస్ ప్లే స్క్రీలను ఏర్పాటు

కాకినాడ, మేజర్న్యూస్ : ఎన్నికల్లో పోటి చేసిన అభ్యర్థులు/ఏజేంట్లు స్ట్రాంగ్ రూముల భద్రతను పరిశీలించేందుకు వీలుగా జేఎన్టీయూలో సీసీటీవీ కెమెరాల డిస్ ప్లే స్క్రీలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ తెలిపారు. సాధారణ ఎన్నికలు-2024కు సంబంధించి కాకినాడ జేఎన్టీయూలో భద్రపరిచిన ఈవీఎంల స్ట్రాంగ్ రూములను గురువారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్.. ఎన్నికల అధికారులతో కలిసి పరిశీలించారు. జేఎన్టీయూ క్యాంటీన్ పైన ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీలచే గుర్తింపు పొందిన ఏజెంట్లు స్ట్రాంగ్ రూముల భద్రతను పరిశీలించేందుకు ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల స్క్రీన్, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ప్రిన్సిపాల్ ఛాంబర్ మీటింగ్ హాలులో వివిధ నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూముల వద్ద విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందితో సమావేశం నిర్వహించి, స్ట్రాంగ్ రూములు వద్ద నిర్వర్తించవలసిన విధులపై దేశానిద్దేశం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు-2024కు సంబంధించి కాకినాడ జిల్లాలో ఒక పార్లమెంట్, ఏడు అసెంబ్లీ స్థానాలకు చెందిన ఈవీఎంలను జేఎన్టీయూలోని వివిధ బ్లాకుల్లో సిద్ధం చేసి స్ట్రాంగ్ రూముల్లో భద్రపరచడం జరిగిందన్నారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీలచే గుర్తింపు పొందిన ఏజెంట్లు స్ట్రాంగ్ రూములు వద్ద భద్రతను పరిశీలించేందుకు వీలుగా జేఎన్టీయూ క్యాంటిన్ పైన సీసీటీవీ కెమెరాల డిస్‌ప్లే స్క్రీన్ లను ఏర్పాటు చేసామన్నారు. పోటీలో నిలిచిన అభ్యర్థులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని ఆయన తెలిపారు. అదేవిధంగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలవారీగా స్ట్రాంగ్ రూముల వద్ద నిరంతర విధులు నిర్వర్తించేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. సిబ్బంది అంతా అప్రమత్తలతో వ్యవహరించి ప్రతి రోజూ ఉదయం స్ట్రాంగ్ రూముల సీల్ లను తప్పనిసరిగా పరిశీలించాలని, స్ట్రాంగ్ రూముల సందర్శనకు వచ్చిన ప్రతి ఒక్కరి వివరాలు ఎప్పటికప్పుడు లాగ్ రిజిస్టర్ లో నమోదు చేయడంతో పాటు వీడియో కెమెరాల్లో చిత్రించాలన్నారు. ఏదైనా సందేహం ఉంటే సంబంధిత రిటర్నింగ్, ఇతర అధికారులకు వెంటనే సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ సిబ్బందికి సూచించారు.

జీవవైవిధ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ జె.నివాస్

కాకినాడ,మేజర్న్యూస్ : జీవవైవిధ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలక్టర్ జె.నివాస్ పేర్కొన్నారు.గురువారం కలెక్టరేట్‌లో జిల్లా కలక్టర్ జె.నివాస్..శిక్షణా కలెక్టర్ హెచ్ఎస్ భావన,ఇతర అధికారులతో కలిసి జిల్లా స్థాయి పర్యావరణ పోటీలకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 19న జిల్లా స్థాయి పర్యవరణ పోటిలను పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. 4వ తరగతి నుంచి డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు జీవవైవిధ్యం వలన లాభాలు అనే విషయంపై వ్యాసరచన, చిత్రలేఖనం, వృకత్వపోటీలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ పోటీలు ఈ నెల 19వ తేది ఉదయం 8గంటల నుండి 10గంటల వరకు నిర్వహిస్తారని ఇతర వివరాల కోసం 6281158344 ఫోన్ నెంబర్ ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలక్టర్ (ట్రైనీ)హెచ్.ఎస్ భావన, ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ ప్రాంతీయ సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, జిల్లా సమన్వయకర్త కె.వి.కె మహేశ్వరరావు, ఎమ్.ఎస్.ఎన్ చారిటిస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్.ఎస్ సుబ్రహ్మణ్యం, క్లస్టర్ సమన్వయకర్తలు ఎన్.వీరభద్రరావు, వి.ఎస్.వి.రమణమూర్తి, పి.రవిశంకర్‌పాల్గొన్నారు.

19వ తేదీ నుండి శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కేశవస్వామి కళ్యాణోత్సవములు

కాకినాడ, మేజర్ న్యూస్ : తాళ్ళరేవు మండలం కేశవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కేశవస్వామివారి దేవస్థానంలో ఈనెల 19 నుండి 24 వరకు కళ్యాణోత్సవ సందర్భంగా విశేష కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి యర్రా వెంకటేశ్వరరావు తెలిపారు. భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివార్ల ఆశీస్సులను అనుగ్రహాన్ని పొందాల్సిందేగా విజ్ఞప్తి చేశారు. 19వ తేదీ ఉదయం నాలుగు గంటల నుండి శ్రీ స్వామి అమ్మవార్లకు ఉష కాల ప్రభాత సేవ, ప్రత్యేక అభిషేకాలు, పూజలు, కుంకుమార్చనలు, బాల భోగం జరుగుతుందన్నారు. ఏడు గంటల నుండి గ్రామోత్సవం సాయంత్రం ఐదు గంటల నుండి అంకురార్పణ ధ్వజారోహణ జరుగుతుందన్నారు. రాత్రి 8 గంటలకు అంగర శ్రీనివాసచార్యులు మరియు ప్రధాన అర్చకులు పెద్దింటి వెంకట శ్రావణ కుమారాచార్యుల వార్లచే వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం శ్రీ స్వామివారి కల్యాణోత్సవం జరుగుతుందన్నారు. 20వ తారీఖున ఉషకాల ప్రభాత సేవ,పూజలు, కుంకుమార్చనలు, బాల భోగం జరుగుతుందన్నారు. సాయంత్రం నాలుగు గంటల నుండి గ్రామ సేవ అనంతరం మంగళంపల్లి లక్ష్మీనారాయణ శాస్త్రి స్వగృహమునందు కొట్టాయి ఉత్సవము జరుగుతుందన్నారు. 21 ఉదయం ఉషకాల ప్రభాత సేవ, పూజలు, కుంకుమార్చనలు, బాల భోగం జరుగుతుందని, సాయంత్రం నాలుగు గంటలకు గ్రామ సేవ సదస్యం మహదాశిర్వాచనము జరుగుతుందన్నారు. 22న ఉషకాల ప్రబాద సేవ పూజలు కుంకుమార్చనలు బాలభాగము సాయంత్రం ఐదు గంటలకు కేశవపురం గ్రామ వీధుల్లో శ్రీ స్వామివార్లను గ్రామ సేవ నిర్వహిస్తూ సాంస్కృతి కార్యక్రమం జరుగుతుందన్నారు. 23వ తేదీన ఉదయం ఉష కాల ప్రభాత సేవ, పూజలు, కుంకుమార్చనలు, బాల భోగము, శ్రీ స్వామివారికి దీక్ష విరమణ, పూర్ణాహుతి తదుపరి చక్రస్నానము గ్రామ సేవ సాయంత్రం 6 గంటలకు తెప్పోత్సవము, 24వ తారీఖున ఉషకాల పూజా సేవ, పూజలు, కుంకుమార్చనలు, బాల భోగము, సాయంత్రం నాలుగు గంటలకు గ్రామ సేవ రాత్రి 8 గంటలకు పుష్పోత్సవము జరుగుతుందని వెంకటేశ్వరరావు తెలిపారు. ఎంతో మహిమాన్వితమైన స్వామివారి కృపాకటాక్షాలను అందరూ పొందాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. 25వ తేదీ ఉదయం 11 నుండి ఆలయం వద్ద అన్న సమారాధన జరుగుతుందని భక్తులందరూ పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించాల్సిందిగా కోరారు.

కూనవరం మండలం చినార్కూర్ చెరువు రిపేర్ నిమిత్తం ఆర్థిక సహాయం చేసిన జమాల్ ఖాన్

కూనవరం, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం చినార్కూరు గ్రామపంచాయతీ నందుగల జిన్నేలగూడెం గ్రామంలో చెరువు తుమ్ మరమ్మత్తుల నిమిత్తం తెలుగుదేశం పార్టీ నాయకుల సూచన మేరకు డాక్టర్ జమాల్ ఖాన్ గారి ట్రస్ట్ ద్వారా ఆ యొక్క గ్రామ ప్రజల కు డాక్టర్ జమాల్ ఖాన్ ప్రముఖ ఆయుర్వేద డాక్టర్ 20వేల రూపాయలు ఇవ్వడం జరిగింది చెరువు రిపేరు చేసుకుని పంటలు బాగా పండించు కోవాలని పలు మీకు ఏ ఆపద వచ్చినా జమాల్ కాంట్రాక్ట్ ద్వారా మీకు పలు సేవలు చేస్తానని చెప్పారు అలాగే గ్రామంలో ఉన్నటువంటి యువత చెడు మార్గంలోకి వెళ్ళకూడదని మంచి ఆశయంతో నడచి తల్లిదండ్రులకు మీ వంతు సాయం చేయాలని చదువుతోపాటు ఆటలు కూడా ఉత్సాహంగా ఉండాలని వారికి క్రికెట్ కిట్టు అందజేశారు ఈ యొక్క కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంటు అధికార ప్రతినిధి ఎడవల్లి భాస్కరరావు, మాజీ ఎంపీపీ మండల ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు మాజీ మండల అధ్యక్షుడు గడేసుల ప్రేమ్ చందు అరకు పార్లమెంట్ మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ రసూల్ సుపీ, రియాజ్, గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు

పదవీవిరమణ చేసిన

ఇరువురు హోమ్ గార్డ్ లకు సన్మానం

కాకినాడ, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ హోం గార్డ్స్ యూనిట్‌లో పనిచేయుచున్న హెచ్జి 501 జంగా బాలకృష్ణ మరియు హెచ్జి 81 సదాశివుని సత్యనారాయణ వీరిద్దరూ 1984 వ సంవత్సరంలో హోం గార్డ్ గా జాయిన్ అయి అప్పటినుండి సుమారు 40 సంవత్సరాలు ఎటువంటి రిమార్క్ లేకుండా మంచి సర్వీసు చేసి 9వ తేదీన జంగా బాలకృష్ణ,13వ తేదీన సదాశివుని సత్యనారాయణ హోం గార్డ్ సర్వీస్ నుండి పదవీ విరమణ అయినారు. వీరిద్దరూపదవీవిరమణ అయిన సందర్భంగా జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆయన కార్యాలయంలో జంగా బాలకృష్ణమరియుసదాశివుని సత్యనారాయణలను దుశ్శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను బహుకరించి నారు. ఈ కార్యక్రమములో ఏవో యమ్.శివ రామ రాజు మరియు హోం గార్డ్స్ ఆర్ఐ వెంకటరావు పాల్గొన్నారు.

కూటమి విజయం

కోసం కృషిచేసిన అందరికీ ధన్యవాదాలు

-సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి లోతా రామారావు.

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా కూటమి బరిలోకి దింపిన నా విజయానికి కృషి చేసిన ప్రతి అక్క చెల్లెమ్మ, అన్నదమ్ములకు లోతా రామారావుకృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 13న జరిగినసార్వత్రిక ఎన్నికల్లోతమ ఓటు హక్కు వినియోగి ంచుకున్నందుకు ప్రతి ఒక్కరికీ అభినందనలన్నారు .ఈ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గత కొన్ని రోజులుగా సీపీఎం పార్టీ కార్యకర్తలు,అభిమానులు, ఆదివాసీ జెఏసీ నాయకులు, మేధావులు మహిళలు,పలు ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కాంగ్రెస్,ఆమ్‌ఆద్మీ,వామపక్షాలు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజా సమస్యలపైఎన్నో పోరాటాలు చేస్తూ ఎన్నో ఇబ్బందులు పడుతూ,ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ సీపీఎం జెండా మోస్తూ ఈ రోజు సిపిఎం అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పని చేసారని వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. సీపీఎం,ఇండియా కూటమి నాయకులకు,కార్యకర్తలకు, అభిమానులకు మహిళలకు, యువకులకు,ప్రజా సంఘాల నాయకులకు అందరకి ఉద్యమ అభినంద నలు తెలిపారు.

వెంకన్న హుండీ ఆదాయం రూ.90 లక్షలు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. 31 రోజుల కాలానికి రూ.90.45 లక్షలు, బంగారం 14 గ్రాములు, వెండి 710 గ్రాములు, క్షేత్రపాలకుడు విశ్వేశ్వరస్వామివారి ఆలయ హుండీ ఆదాయం రూ.2,30,472లు సమకూరింది. ఈ లెక్కింపు కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, పర్యవేక్షాధికారి, అసిస్టెంట్ కమిషనర్ డి.నాగమల్లేశ్వరరావు, ఈవోలు కామేశ్వరరావు, బి.కిరణ్, సిబ్బంది ఉన్నారు.

బీఈడీ పుస్తకాన్ని ఆవిష్కరించిన వీసీ పద్మరాజు

రాజానగరం,మేజర్న్యూస్ : ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం విద్యాకళాశాల సహాయాచార్యులు డా.ఎం.గోపాలకృష్ణ వ్రాసిన పుస్తకాన్ని వీసీ ఆచార్య కె.పద్మరాజు ఆవిష్కరించారు. గురువారం యూనివర్సిటీ ఈసీ హాల్‌లో పుస్తకాన్ని ఆవిష్కరించిన వీసీ సహ రచయిత డా.ఎం.గోపాలకృష్ణను అభినందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు మరియు సంస్కృత అకాడమీలో బీఈడీ మొదటి సంవత్సరానికి చెందిన భౌతిక రసాయన శాస్త్ర బోధనాభ్యసన శాస్త్రం 1 అనే పుస్తకాన్ని ఆవిష్కరించామని వీసీ తెలియజేసారు. రచయిత డా.ఎం.గోపాలకృష్ణ మాట్లాడుతూ పుస్తక రచనకు సహకరించిన విశ్వవిద్యాలయ అధికారులకు, అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజేసారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ పుస్తక రచయిత డా.ఎం.గోపాలకృష్ణ ను అభినందించారు.

కళ్యాణాల సీజన్

- ఎన్నికల కోడ్‌తో తప్పిన ప్రోటోకాల్ బాధలు

కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి : ప్రస్తుతం కళ్యాణల సీజన్ నడుస్తోంది. వైశాఖ ఏకాదశి రోజు ప్రముఖ ఆలయాలలో కళ్యాణం నిర్వహించడం వందల సంవత్సరాల నుంచి ఆనవాయితిగా వస్తోంది. ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి వారి వార్షిక కళ్యాణ ఈనెల 19వతేదీ రాత్రి 9 గంటల నుంచి ప్రారంభమవుతుంది. ఈ కళ్యాణం తిలకించేందుకు లక్షమంది పైగా భక్తులు వస్తారని అంచనా. అదేవిధంగా 22వ తేదీ రథోత్సవంజ్ 24న శ్రీపుష్ప యాగం కార్యక్రమాలు అంగరంగవైభవంగానిర్వహించనున్నారు. ఈ కళ్యాణానికి దేశం నలుమూలల నుంచి భారీ ఎత్తున భక్తుల తరలివస్తారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి రామచంద్ర మోహన్, డిప్యూటీ ఈవో డిఎల్‌వి రమేష్ బాబు, అసిస్టెంట్ కమిషనర్ విశ్వనాథరాజు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త కల్యాణంలో పాల్గొంటారు. ట్రస్ట్ బోర్డు కు ఎలాంటి రాచమర్యాదలు ఉండవు. కోడ్ అమల్లో ఉండడం దీనికి కారణం. ఇప్పటికే అన్నవరం కళ్యాణంపై అధికారులు పలు దఫాలు సమీక్ష జరిపారు. కళ్యాణం తిలకించేందుకు వచ్చినవారికి, స్వామివారి దర్శనాలు, వ్రతాలు చేసుకునేందుకు వచ్చినవారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా విడివిడిగా ఏర్పాట్లు చేస్తున్నారు. రథోత్సవం కొండ దిగివున నిర్వహిస్తారు. జిల్లా కలెక్టర్, ఎస్పి తదితరులు హాజరు కానున్నారు. దేవాదాయశాఖ కమిషనర్ రాము సత్యనారాయణ, జాయింట్ కమిషనర్ సుబ్బారావు, డిప్యూటీ కమిషనర్ మేడేపల్లి విజయరాజు, జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్ పులి నారాయణమూర్తి, కాకినాడ ఇన్స్పెక్టర్ వడ్డి ఫనీంద్ర కుమార్ హాజరు కానున్నారు. అదేవిధంగా కాకినాడ రూరల్ సర్పవరంలో శ్రీ భావన్నారాయణ స్వామివారి ఆలయం వేంచేసి ఉంది. దేశంలో ఎక్కడా లేనివిధంగా గరుడ పక్షి పై స్వామివారు స్వయంభుగా వెలిసారు. ఇక్కడ ముగ్గురు భావున్నారాయణ స్వాములు కొలువుదీరారు. 17వ తేదీన స్వామివారికి గరుడ సేవ నిర్వహిస్తారు. అనంతరం వితరణ చేసే గరుడ ప్రసాదం స్వీకరిస్తే వివాహం అయ్యి పిల్లలు లేని దంపతులకు సంతాన ప్రాప్తి కలుగుతుందని భక్తుల నమ్మకం. ఈ ఒక్కరోజే 50 వేల మంది పైగా భక్తులు వస్తారని అంచనా వేశారు. ఇక 19వ తేదీ రాత్రి కళ్యాణానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసారు. ఆలయ కార్యనిర్వహణాధికారి జొన్నాడ భీమశంకర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పరివేక్షిస్తున్నారు. ప్రైవేటు వ్యక్తులు పెత్తనం చేయడంతో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఇప్పటికే కమిషనర్ సీరియస్ అయ్యారు. ట్రస్ట్ బోర్డుతో పాటు ఇతరనాయకులుకళ్యాణం తిలకించవచ్చు. దర్శనం చేసుకోవచ్చు. అంతే తప్ప కళ్యాణ వ్యవహారంలో జోక్యం చేసుకోవద్దని ఆదేశాలు జారీ చేశారు. కానీ గ్రామంలో వారి పెత్తనం ఎక్కువగా ఉండడంతో ఈవో ఇబ్బంది పడే పరిస్థితిలు ఏర్పడ్డాయి.కాకినాడ దేవాలయం వీధిలో ఉన్న వందల సంవత్సరాల ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన శ్రీ రుక్మిణి సత్యభామా సమేత వేణుగోపాలస్వామివారి కల్యాణోత్సవాలు కూడా ఈ నెల 18

నుంచి ప్రారంభం కానున్నాయని ఆలయ ఈవో ఆర్.రాజేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేశారు. అదేవిధంగా కాకినాడ జిల్లాలోని ఇతర ఆలయాలతో పాటు బి.ఆర్.అంబేద్కర్‌కొనసీమ, తూర్పు గోదావరి జిల్లాలోని ఇతర ఆలయాల్లో కూడా వార్షిక కళ్యాణ మహోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. దేవాదాయ శాఖ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తోంది.

మల్లేశ్వరం ఖండవల్లి గ్రామాల్లో దేవస్థానం భూముల టెండర్ కం వేలం

పెరవలి,మేజర్న్యూస్:మార్చి2 0వతేదీ 21వతేదీల్లో తూర్పుగోదావరి జిల్లా పెరవలిమండలంఖండవల్లి మరియు మల్లేశ్వరం గ్రామంలోని దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధీనంలో నిదేవస్థాన ముల భూములకు సంబంధించి టెండర్ కం వేలం శ్రీకపిల మల్లేశ్వర స్వామివారి ఆలయ ప్రాంగణంలో నిర్వహించ బడున ని ఆలయ ఈవో ఏవి శ్రీనివాసరావు తెలియజేశా రు.ఆసక్తిగలవారు వేలంపా టలో పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

రాజమొమ్మంగి పిహెచ్‌సిలో వైద్యులును నియమించాలి -ఎంపీటీసీలు డిమాండ్

రాజమొమ్మంగి, మేజర్ న్యూస్ : రాజమొమ్మంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులను పూర్తిస్థాయిలో నియమించాలని ఎంపీటీసీలు గొల్లపూడి పెద్దిరాజు, నల్ల సత్యనారాయణలు డిమాండ్ చేశారు.. గురువారం రాజమొమ్మంగి లో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఎంపీటీసీలు మాట్లాడుతూ రాజమొమ్మంగి పిహెచ్‌సిలో ఎమర్జెన్సీ రోగులకు వైద్యులు అందుబాటులో లేకుండా ఫోన్ ద్వారా వైద్యం చేయి స్తున్నారని ఆరోపించారు. పిహెచ్సిలో ప్రతిరోజు ఓపి నమోదు 150 దాటడంతో ముగ్గురు వైద్యులు, నలుగురు స్టాఫ్ నర్సులు అవసరమై ఉందని ఇక్కడ పూర్తి స్థాయిలో వైద్య సిబ్బందిని నియమించాలని ఎంపీపీ ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. రాజమొమ్మంగిలో బస్ షెల్టర్, టాయిలెట్స్ లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఎన్ హెచ్ 516 ఈ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా రోడ్లకు ఇరువైపులా చెట్లు తొలగించడం జరిగిందని దీంతో వాహనదారులకు నీడ లేక ఇబ్బందులు పడుతున్నారని చెరుకుంపాలెం నుండి శరభవరం వరకు రోడ్డుకు ఇరువైపులా చెట్లు నాటాలని పెద్దిరాజు, సత్తిబాబు, కొండపల్లి సర్పంచ్ జగన్నాథం కోరారు. మండలంలో వట్టి గడ్డ, మడేరు రిజర్వాయర్ ప్రధాన కాలువ పూడికతీత పనులు వేసంగి కాలంలో పూర్తి చేసినట్లయితే పంటలకు నీటి ఎద్దడి ఉండదని ఎంపీటీసీలు మీన వల్లిసుబ్బారావు, సత్తిబాబు, పెద్ది రాజులు ఎంపీపీ, ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. వైస్ ఎంపీపీ లు సత్య చంద్ర రాణి, జూర్రా రాజేశ్వరి, ఎంపీటీసీలుకనిగిరి గంగా దుర్గ, కానేం అచ్చియ్యమ్మ, చుంద్రు లోవలక్ష్మి, ఆవు గడ్డ నిర్మలాదేవి, కో ఆప్షన్ సభ్యులు కామేష్,సర్పంచులు కొంగర మురళీకృష్ణ, బూసరి సత్తిబాబు, కోడ్లు సూరిబాబు, పూసం సత్యవతి పంచాయతీ కార్యదర్శులు, పలు శాఖల అధికారులు ఉన్నారు. సీఐ ఎన్ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో ఎస్సై వెంకయ్య నేతృత్వంలో పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించారు.

గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

పెద్దాపురం రూరల్,మేజర్న్యూస్ :వేసవిసెలవులనువృదా చేయ కుండా బాలలు సద్వినియోగం చేసుకోవాలని పెద్దాపురం శాఖా గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు తెలిపారు. జిల్లా గ్రంథాలయ శాఖ ఆదేశాల మేరకు వచ్చేనెల 7వ తేది వరకు బాలల సృజనాత్మక శక్తిని పెంపొందించేందుకు ఉపకరించే లు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, గ్రంథాలయాధికారి తెలిపారు. దీనిలో భాగంగా గురువారం విద్యార్థులకు కథలు వినడం, పుస్తక సమీక్ష చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.లక్ష్మణరావు విద్యార్థులకుపలుఅంశాలపై అవగాహన కల్పించారు. గ్రంథాలయ పాఠకులు,సిబ్బంది సింగం బుల్లియ్య పాల్గొన్నారు.

కౌంటింగ్‌కు 14 టేబుల్స్

- ఆర్వో వెంకటరావు వెల్లడి
- ఏర్పాట్ల పరిశీలన

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటీ నియోజకవర్గ ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి పార్లమెంట్, అసెంబ్లీ లకు 14 టేబుల్స్ చొప్పున ఏర్పాటు చేయనున్నట్లు రిటర్నింగ్ అధికారి జే.వెంకటరావు తెలిపారు. గురువారం సాయంత్రం జేఎన్టీయూకే సివిల్ బ్లాక్ లో ప్రతిపాదించిన కౌంటింగ్ సెంటర్ వద్ద ఏర్పాట్లను అధికారులతో కలిసి ఆర్వో పర్యవేక్షించారు. చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు ఇచ్చారు. పార్లమెంట్, అసెంబ్లీలకు ఏర్పాటు చేయాల్సిన టేబుల్స్, సౌకర్యాలు, ఇతర ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఆర్వో వెంకటరావు మాట్లాడుతూ కౌంటింగ్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కౌంటింగ్ నిర్వహణ సమయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఏఆర్ఓ చల్లన్నదొర ఏఈ రమేష్‌బాబు తదితరులు ఉన్నారు.

అన్నవరప్పాడు వెంకన్న ఆలయ హుండీ లెక్కింపు

పెరవలి, మేజర్ న్యూస్ : అన్నవరప్పాడు గ్రామంలో 16వ నెంబర్ జాతీయ రహదారి ప్రక్కన వేయిం చేస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ హుండీ లెక్కింపు మే 16వ తేదీ గురువారం దేవా దాయ ధర్మాదాయ శాఖ ఉన్నత అధికారుల భక్తుల సమక్షంలో జరిగింది. తీపర్రు గ్రూపు దేవాల యాల కార్య నిర్వహణా ధికారి ఎం ఎం రామయ్య పరిశీలకుడిగా స్వామివారి సేవకులు అన్నవరప్పాడు గ్రామస్తులు చే లెక్కింపు జరపగా 50 రోజులకు గాను రూ 3,70,291 లు అక్షరాల మూడు లక్షల డెబ్బది వేల 291 రూపాయలు ఆదాయం సమకూరినది అని ఆలయ ఈవో మీసాల రాధాకృష్ణ తెలియజేశారు. ఈ లెక్కింపులో వెండి, బంగారము వచ్చి ఉండలేదు మరియు విదేశీ కరెన్సీ వచ్చి ఉండలేదు అన్నారు .ఈ కార్యక్రమంలో శ్రీవారి సేవకులు, గ్రామస్తులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు అన్నారు.

ఎస్పీతో కలిసి ఈవీఏంలు భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్‌లు పరిశీలన

-24/7 మూడంచెల భద్రత.. కేంద్ర బలగాలు పహారా
-కేంద్ర, ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్, మొబైల్ టీమ్స్ ఏర్పాటు
-సిసి కెమెరాల చిత్రీకరణ.. ఈవీఎమ్ భద్రతపై సమీక్ష
-నిఘా వ్యవస్థపై దిశా నిర్దేశం ..
ముందస్తు జాగ్రత్తలపై ఆర్వోలకు ఆదేశాలు
-కౌంటింగ్ ఏర్పాట్లపై సమీక్ష
-కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత

రాజానగరం, మేజర్న్యూస్ : తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ఏడు అసెంబ్లి, రాజమండ్రీ పార్లమెంటు నియోజక వర్గాలకు సంబంధించి పోలింగు అయిన బ్యాలెట్ , కంట్రోల్ యూనిట్స్, వివి ప్యాట్స్ అత్యంత జాగ్రత్తగా భద్రపరచడం జరిగిందనీ కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత తెలియ చేశారు. గురువారం సాయంత్రం స్థానిక నన్నయ్య యూనివర్సిటీ ఆవరణలోని స్ట్రాంగ్ రూమ్ లని పరిశీలించి, అక్కడ రిజిస్టర్ లో కలెక్టర్, ఎస్పి సంతకాలు చెయ్యడం జరిగింది. తదుపరి స్ట్రాంగ్ రూమ్ లో భద్రతా, కౌంటింగ్ ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీ లత మాట్లాడుతూ, జూన్ 4వ తేదీన పోలింగు అయిన ఓట్ల లెక్కింపు కోసం ఇప్పటి నుంచి ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించడం, ఆమేరకు సంభందిత నివేదికలను నిర్ణీత సమయం అనుసరించి సమర్పించాల్సి ఉంటుందనీ ఆదేశించారు. పోలైన ఈవీఏమ్ లు భద్రపరిచే క్రమంలో కేటగిరి "ఏ"బి" యూనిట్స్ మరియు కేటగిరీ"సి' డి" లకి చెందిన యూనిట్స్ భద్రపరచడం లో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు.ఆయా యూనిట్స్ సురక్షిత మరియు భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మూడు షిఫ్టుల్లో స్ట్రాంగ్ రూమ్ ల వద్ద బందోబస్తు, గెజిటెడ్ అధికారుల పర్యవేక్షణ బాధ్యతలను నిర్వహించాల్సి ఉంటుందని ఆమేరకు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర నిఘా పెట్టినట్లు తెలిపారు. ఒకటి రెండు సార్లు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు స్ట్రాంగ్ రూమ్ లో ఎటువంటి షార్ట్ సర్క్యూట్ జరుగకుండా విద్యుత్ సరఫరా నిలుపుదల చేయాలని ఆదేశించారు.స్ట్రాంగ్ రూమ్‌లో ఏర్పాట్లు,జూన్4న కౌంటింగ్ రోజున చెయ్యవలసిన కార్యచరణ ప్రణాళికాపై చర్చించడం జరిగింది. ఎస్పీ పి జగదీష్ మాట్లాడుతూ, నన్నయ్య యూనివర్సిటీ వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. సర్కిల్ ఇన్స్పెక్టర్, డి ఎస్పి , మొబైల్ టీమ్, సి ఆర్ పి ఎఫ్, ఆర్మ్డ్ రిజర్వ్ ఫోర్సెస్, రాష్ట్ర పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవడం జరిగిందనీ తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద 144 సెక్షన్ అమలులో కౌంటింగ్ ముగిసే వరకు అమలులో ఉంటుందని పేర్కొన్నారు.ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ఆదేశాల మేరకు ఎటువంటి ఉల్లంఘనలకు పాల్పడకుండా జిల్లా యంత్రాంగానికితగిన సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారులు రాజమండ్రీ రూరల్ జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్, రాజమండ్రీ సిటి మునిసిపల్ కమిషనర్ కే దినేష్ కుమార్, కొవ్వూరు సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్, రాజానగరం ఆర్డీవో ఏ. చైత్ర వర్షిణి, అనపర్తి ఎమ్. మాధురీ, నిడదవోలు ఎస్ డీసిఆర్‌వి రమణ నాయక్, గోపాలపురం ఎస్‌డీసి కేఎల్ శివజ్యోతి, అదనపు ఎస్పీలు ఎల్. చెంచి రెడ్డి, కేఆర్ఆర్‌సి ఎస్‌డిసి ఆర్.కృష్ణనాయక్, డిఎస్పీ కే.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు 600 వేతనం పెంచాలి

- మే 16 నుండి జూన్ 16వరకు వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వాలు చేర్పింపు
- గ్రామ కమిటీలు ఏర్పాటు
- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు
- ఉపాధి హామీ కూలీలకు పనితనాలు పెంచాలి
- ఏఐటియుసి జిల్లా కోశాధికారి కే.బోడకొండ డిమాండ్

కాకినాడ రూరల్,మేజర్న్యూస్ : మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు పెరుగుతున్న ధరలకు అనుకునంగారూ.600వేతనం పెంచాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు డిమాండ్ చేశారు. గురువారం ఉదయం కాకినాడ రూరల్ పిఠాపురం యు.కొత్తపల్లి తదితర ప్రాంతాల్లో ఆయా గ్రామాల్లో పనులు చేస్తున్న ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వం చేర్పింపు కార్యక్రమం జరిగింది.అలాగే 3గ్రామ కమిటీలు వేయడం జరిగింది.ఈసందర్భంగాజరిగిన సమావేశంలో మధు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు 600 వేతనం పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. నేడు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఈ నేపథ్యంలో పెరిగే ధరలు అనుకూలంగా 600 వేతనం ఇస్తేనే ఉపాధి హామీ కూలి సంతోషంగా ఉంటారని మధు పేర్కొన్నారు. వేతనాలు పెంచకపోతే గ్రామీణ కార్మికులు పట్టణాలకు వలసలు పోతారని ఆయన గుర్తు చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వాన్ని చేర్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు సర్కులర్ జారీ చేశారని దానికి అనుకూలంగా ఈ నెల 16 నుండి జూన్ 16 వరకు సభ్యత్వాలు గ్రామ కమిటీలు పూర్తి చేస్తామని వ్యవసాయ కార్మిక ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని మధు పిలుపునిచ్చారు. ఏఐటియుసి జిల్లా కోశాధికారి కే.బోడకొండ మాట్లాడుతూ కూలీలకు పని దినాలు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అప్పలరాజు, జిల్లా ఉపాధ్యక్షులు సాకా రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి నక్క శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తంగళ్ళ బుల్లబ్బాయి, రామకోటి సుబ్బారావు, ధనలక్ష్మి, అప్పయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో భారీ ఎత్తున తాబేళ్లు పట్టివేత

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతం మీదుగా ఒడిస్సా రాష్ట్రానికి అక్రమంగా అవుతున్న సుమారు 1,600 తాబేళ్లను అటవీ శాఖ సిబ్బంది పట్టుకున్నారు. రంపచోడవరం మండలం ఫోక్స్‌పేట అటవీశాఖ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా తాబేళ్లు పట్టుబడినట్లు సబ్ డిఎఫ్ఓ నరేంద్రయన్ పేర్కొన్నారు. అమలాపురం జిల్లా రామచంద్రపురం ప్రాంతం నుండి గోకవరం, రంపచోడవరం మీదుగా ఒడిస్సా రాష్ట్రానికి ఒక వాహనంలో ఉల్లిపాయలు మూటలు మధ్య తాబేలు ఉంచి అక్రమంగా తరలిస్తుండగా అటవీశాఖ సిబ్బంది ఫోక్స్‌పేట అటవీశాఖ చెక్‌పోస్ట్ వద్ద పట్టుకున్నారు. పట్టుకున్న తాబేళ్లు పాటు ఇరువురు వ్యక్తులను, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఒడిస్సా రాష్ట్రంలో తాబేళ్లు మాంసం విక్రయించడానికి వీటిని అక్రమంగా తరలిస్తున్నారని దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అటవీశాఖ అధికారులు తెలిపారు. ముద్దాయిలను కోర్టులో హాజరు పరుస్తామని సబ్ డిఎఫ్ ఓ తెలిపారు. పట్టుకున్న తాబేళ్లులో కొన్ని చనిపోగా మిగతావాటిని జలాశయాల్లో విడిచిపెడతామని అటవీ శాఖ అధికారులు తెలిపారు.

మరిడమ్మ అమ్మవార్కి పంచామృతాభిషేకం

పెద్దాపురం,మేజర్న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రామ మోహనరావు ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవార్కి మఖ నక్షత్రం సందర్భంగా పంచామృతా భిషేకం మరియు బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో అర్చన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఎన్.వి.శేఖర్, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్,సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

టెండర్-కమ్-బహిరంగ వేలం ప్రకటన

యీ దిగువ తెల్పబడిన దేవస్థానము భూములు 2024-25 నుండి 2026-27 వరకు అనగా 3 సంవత్సరముల కాలపరిమితికి కౌలు హక్కునకు టెండర్-కమ్-బహిరంగ వేలం ఈ దిగువ షెడ్యూలు ప్రకారం దేవాదాయశాఖ అధికార్లు సమక్షంలో జరుపబడును. కావున ఆసక్తి కలవారు పాల్గొనవలసినదిగా కోరటమైనది.

వ. నెం.	దేవస్థానం పేరు, చిరునామా	భూమి ఉన్న గ్రామం	విస్తీర్ణం స్వభావం	పాట తేదీ సమయం, వారం	బహిరంగ వేలం జరుగు ప్రదేశం
1.	శ్రీ సీతారామ పార్థసారథిస్వామివారి దేవస్థానం, జగన్నాథపురం, కాకినాడ నగరం & మండలం	పెనుమల్లి కాంట్రేనకోన మండలం, డా. జి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా	య.13.58ట్లు ప్రతులు 3	25-05-2024 శనివారం ఉ. 11.00 గం.ల నుండి	పెనుమల్లి గ్రామ పంచాయితీ వద్ద
2.	శ్రీ సచ్చిదానంద ఆశ్రమం, కాకినాడ నగరం & అర్బన్ మండలం	వెలంపాలెం గ్రామం, రామచంద్రపురం మండలం	య.2.13ట్లు ప్రతులు 2	25-05-2024 శనివారం మధ్యాహ్నం 2 గం.	శ్రీ లక్ష్మీనారాయణ స్వామివారి దేవస్థానం, వెలంపాలెం వద్ద.
3.	శ్రీ ఆంజనేయస్వామివారి దేవస్థానం, చొల్లంగి గ్రామం, తాళ్ళరేవు మండలం	మాధవపట్నం గ్రామం, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా	య.4.73ట్లు ప్రతులు 1	24-05-2024 శుక్రవారం ఉ.10.00 గం.ల నుండి	మాధవపట్నం గ్రామ పంచాయితీ వద్ద
4.	-డిటో-	కుయ్యేరు గ్రామం, కాజులూరు మండలం	య.0.70ట్లు ప్రతులు 1	24-05-2024 శుక్రవారం మధ్యాహ్నం 12 గం.	కుయ్యేరు గ్రామ పంచాయితీ వద్ద
5.	-డిటో-	రాజపూడి గ్రామం, జగ్గంపేట మండలం	య.20.75ట్లు ప్రతులు 1	27-05-2024 సోమవారం ఉ.10 గం.లకు	రాజపూడి గ్రామ పంచాయితీ వద్ద

ఆసక్తి కలవారు మిగిలిన వివరముల కొరకు కార్యాలయం పనివేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును. సంప్రదించవలసిన సెల్ నెం. 9441209704

ఇట్లు
కార్యనిర్వాహణాధికారి

స్థలము : కాకినాడ
తేదీ : 16-05-2024